# ఆదిలాబాద్-మంచిర్యాల సూర్య



www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 27 డిసెంబర్ 2024 , పేజీలు 04


## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట వార్షికోత్సవానికి విరాళం



**లక్ష్మణచంద,సూర్య మేజర్ న్యూస్**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ గురువారం ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా 25 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే దేవాలయ అభివృద్ధి కోసం మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఓస రాజు,ఓస రవి,దొంతుల రాజు,గాండ్ల హరీష్,ఈటెల లచ్చన్న, గాండ్ల నరేందర్, ఈటెల హనుమంతు, దొంతుల రవి తదితరులు పాల్గొన్నారు.




▶ అత్యవసరం పేరుతో అడ్డగోలుగా అడ్వాన్సులు ▶ సౌకర్యాలు లేకున్నా సమర్పించుకునుడే ▶ అరకొర సౌకర్యాలున్న ఐసీలు ▶ ఐసీల పేరుతో అందికాడికి దండుకునుడు ▶ మరణాలు సంభవిస్తున్న మత్తు నిద్రలో యంత్రాంగం ▶ కుటుంబ సభ్యులను కోల్పోతున్న ప్రజలు ▶ ఉదాసీన వైఖరికి మామూళ్ళ వ్యవహారమే అంటున్న ప్రజలు

వైద్యో నారాయణో హారీ అనే నానుడి ప్రస్తుతం డబ్బో నారాయణో హారీ అనే చందంగా మారింది.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పలు ఆసుపత్రుల వ్యవహారం ఇందుకు తీసిపోలేదనే విధంగా కొనసాగుతున్నాయి.ప్రత్యేక సేవల పేరుతో ప్రజల వద్ద నుండి అందిన కాడికి దండుకొని చివరికి చేతులెత్తేస్తున్న సంఘటనలు సైతం మంచిర్యాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంటున్నాయి. దీనిపై ప్రత్యేక కథనం

వివరాలు 2లో

### జిల్లా క్రీడాకారులు

## రాష్ట్రస్థాయిలో రాణించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

సి.ఎం. కప్-2024 పోటీలలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌లలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులు బయలు దేరుతున్న బస్సులను గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్,జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ( మిగితా...2లో )

### వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా

## అధిక దిగుబడి పొందవచ్చు

**సోన్, డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

వరి సాగు లో వెదజల్లే పద్ధతి ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని ఏఈఓ లు సూచించారు. మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో రైతు కొండ రవి నారు మడిలో వెదజల్లే పద్ధతిని పరిశీలించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాటు వేయకుండా వెదజల్లే పద్ధతిని అవలంబిస్తే అధిక దిగుబడితోపాటు,కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చని,కూలీలకు ఖర్చు 5 నుండి 8 వేల వరకు ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. న్యూ వెల్మల్ గ్రామ అభ్యుదయ రైతు కొండ రవి నారు మడి వేయకుండా నేరుగా వడ్లు వెదజల్లు పద్ధతి ద్వారా వరి సాగు చేస్తూ నాట్లు వేసే పద్ధతికి స్వస్తి చెప్పి వెదజల్లే పద్ధతి పాటిస్తున్నాడని, ఆదాచేయడమే కాకుండా తక్కువ నీటి వినియోగం,విత్తన ఖర్చు ఆదా అవ్వడంతో పాటు అలాగే 10 రోజుల ముందు వరి కోతకు రావడంతో సమయం ఆదా అవుతుంది. ముఖ్యంగా వరి గెల ఒత్తుగా దృడంగా వచ్చి దిగుబడి పెరుగుతుంది కాబట్టి ఇలాంటి వెదజల్లు పద్ధతి ప్రతి రైతు అనుసరించాలని, ముఖ్యంగా పామ్ ఆయిల్ తోటలో అంతర పంటగా వరి సాగు చేయడం అనేది చాలా అరుదైన విషయం ఒక క్రొత్త ఒరవడితో వరి పంట సాగు చేస్తూ మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తూ ప్రయోగాత్మక వ్యవసాయం చేస్తున్న అభ్యుదయ రైతు కొండ రవికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వోలు అశోక్, ప్రగతి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



### పోలీసుల ఆధ్వర్యంలో


## పెద్దనపల్లిలో కార్డన్ సర్చ్

**- సైబర్ క్రైమ్ పై అవగాహన**

**- మూడు ద్వి చక్ర వాహనాల్లో సీజ్**

**కాసిపేట, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని పెద్దన పల్లి గ్రామంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు ఈ ప్రాంతంలో ఉంటున్నారా లేదా అపరచిత వ్యక్తులకు ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో విచారిస్తూ ప్రతి ఒక్కరి ఆధార్ కార్డ్, గుర్తింపు కార్డ్‌లను పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోల ఆర్సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లు చెక్ చేశారు. సరియగు ధ్రువపత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని 27ద్విచక్ర వాహనాలు, 3ఆటో లను గుర్తించి వాటిని అక్కడికక్కడే ఫైన్ వేసి సరిచేయించారు. 3నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాలను సీజ్ చేశారు.కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను ఉద్దేశించి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి స్థానిక ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కోత్త చట్టాల పై అవగాహన,మూఢ నమ్మకాల గురించి అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని ట్రాఫిక్ నిబంధనలను గురించి వివరించారు. కార్యక్రమం లో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, కాసిపేట్ , మందమర్రి, దేవపూర్ , రామకృష్ణాపూర్, ఎస్ ఐ లు, సిబ్బంది, నార్కోటిక్ డాగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నేరడిగొండ డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో వివిధ మండలాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు కుమారి గ్రామానికి చెందిన పి.రుక్మ బాయికి రూ.22,500/- పి.కాసిరామ్ కు రూ.27,000/- ఇచ్చోడ మండలంలోని సాత్ నంబర్ గ్రామానికి చెందిన జాధవ్ కౌసల్య కు రూ. 25,500/- ముక్రా బి గ్రామానికి చెందిన ముసిరబికి రూ. 19,500/- నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన సాయి చరణ్ తేజ్ కు రూ. 18,000/- జి. ప్రవీణ్ కు రూ. 18,000/- డి. సునీత కు రూ. 24,000/- ఎస్. లక్ష్మీ కు రూ. 20,500/- ఆర్. రాజేశ్వర్ కు రూ. 27,000/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, శ్రీకాంత్,చంద్రశేఖర్, రుక్మన్ సింగ్,శ్రీధర్ రెడ్డి,మారుతి, దేవేందర్ రెడ్డి, పండరీ, ప్రతాప్, అభిరాం రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# వైద్యో (డబ్బో) నారాయణో హరి

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

మారుతున్న జీవన విధానాలకు తోడు కలుషిత ఆహారం తీసుకోవడంతో ప్రజలు వివిధ రోగాల భారీన పడుతున్నారు.రోగాల భారీన పడిన ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో అరకొర వసతులు,సరిపడా వైద్యులు అందబాటులో లేక పోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తున్నది.ప్రజల అవసరాలను అసరాగా చేసుకొని ప్రైవేటు ఆసుపత్రుల యాజమానులు అందినకాడికి దోచుకుంటున్నారని ప్రజలు లబోదిబో మంటున్నారు.మంచిర్యాల జిల్లా కేంధ్రంలో సుమారుగా 150కి పైగా అన్ని రకాల ఆసుపత్రులు ఉంటాయి.వాటిలో కొన్నింటికి అత్యవసర సర్వీసుల పేరుతో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తామని బోర్డులు పెట్టిన ఆసుపత్రులు దర్శనం ఇస్తాయి.మంచిర్యాల జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రైలు,రోడ్డు మార్గం అనుకూలంగా ఉండడంతో మంచిర్యాల జిల్లా కేంధ్రంలోని ఆసుపత్రులకు ఆసిఫాబాదు జిల్లాలోని ప్రజలతో పాటు కాళేశ్వరంపై బ్రిడ్జి నిర్మాణంలో మహారాష్ట్ర ప్రజలు సైతం వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రులను ఆశ్రయిస్తుంటారు. ఆసిఫాబాదు,సిరోంచ నుండి వైద్యం కోసం వచ్చే ప్రజలు ఎక్కువగా నిరక్ష్యరాస్యులు ఉంటారు.వీరి నిరక్ష్యరాస్యతను అసరగా తీసుకొని వారి వద్ద నుండి వివిధ రకాల పేరుతో వారి ఇళ్ళను గుల్ల చేస్తున్నారని



పేర్కోంటున్నారు.ముఖ్యంగా పాముకాటు, ఫైజన్ తీసుకున్న కేసులు వస్తే ఇక ఆసుపత్రివారికి పండుగే అనేలాగా రోగితో వచ్చే వారిని భయభ్రాంతులకు గురి చేసి అందిన కాడికి దండుకుంటున్నారని బాధితులు పేర్కోంటున్నారు.

## పరీక్షల పేరుతో పరేషాన్..

ఆసుపత్రిలో చేరిన రోగికి వైద్య పరీక్షల అనంతరమే వైద్యాన్ని అందించాలి అనేది నిజమైనప్పటికి వివిధ రకాల టెస్టుల పేరుతో వేలాది రూపాయలను ముక్కు పిండి వసూలు చేస్తున్న సంఘటనతో మంచిర్యాల జిల్లాలోని ఆసుపత్రులు ప్రథమస్థానంలో నిలుస్తాయనడంలో ఏలాంటి సందేహంలేదు.సీజనల్‌గా వచ్చే వ్యాధులకు తోడు గుండే,ఊపిరితిత్తులకు సంబంధించిన రోగులు ఆసుపత్రిలో చేరితే లక్షలాది రూపాయలను సమర్పించుకోవాల్సిందే.

## మందుల షాపులు ఆసుపత్రి ఆవరణలోనే...

మంచిర్యాల జిల్లాలోని పలు ఆసుపత్రులలో మందుల దుకాణాలు నెలకొల్పి రోగులకు అందుబాటులో మందులను అందిస్తున్నామనేది కొంత మేరకు ఉపయోగకరమైనదే అయినప్పటికి అవసరంలేకున్నా అడ్డగోలుగా మందులను అంటకట్టి బిల్లుల మోతను మ్రోగిస్తున్నారిని ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. అటూ పరీక్షల పేరుతో,ఇటూ అడ్డగోలుగా మందుల పేరుతో ఆసుపత్రి వర్గాల వారు లక్షలాది రూపాయలను ప్రజల దగ్గర నుండి దోచుకుంటున్నారని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

## మందుల షాపులను తనిఖీ చేస్తున్నారా...?

జిల్లాలో నెలకొల్పిన మందుల షాపులను తప్పని సరిగా డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ విధిగా తనిఖీ చేయాల్సి ఉంటుంది.మందుల షాపులు నెలకొల్పాలంటే ఫార్మసీ కోర్సు చేసి ఉండాలనే నిబంధనలు ఉన్నాయి.కానీ పలు మెడికల్ షాపులలో ఫార్మసిస్టుల ఆద్వర్యంలోనే కొనసాగుతున్నాయా..?లేదా అనేది అనుమానంగానే ఉన్నది.ఏది ఏమైనప్పటికి అధికారలు నిర్లక్ష్యంతో అమాయక ప్రజలు అవస్థలు పడాల్సి వస్తున్నది.

**మిరిన్ని వివారాలు రేపటి సంచికలో**

## జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా జిల్లాలో గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్,జిల్లా స్థాయిలలో వివిధ క్రీడా విభాగాలలో పోటీలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను



రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా నుండి 190 మంది క్రీడాకారులు ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని, సింగరేణి సంస్థ ద్వారా క్రీడాకారులకు టీ షర్ట్,లోయర్, క్యాప్‌లతో కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రమశిక్షణ అలవడుతుందని, ఏకాగ్రత పెంపొందుతుందని అన్నారు. గెలుపు-ఓటములను సమానంగా తీసుకోవడం, నాయకత్వం, స్నేహతత్వం అలవాటు అవుతాయని, క్రీడాకారులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేసి, రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**- డీజీఎం అరుణ సవిత.**

**గుడిహత్నూర్,డిసెంబర్,26 మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలో గురువారం నూతనంగా ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ డిజిఎం అరుణ సరిత అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో తమ శాఖది ఇది ఆరవ బ్రాంచ్ అని డిజీఎం తెలిపారు.మండల ప్రజలకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ శాఖ ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రజలు బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కిరణ్, మండల నాయకులు ఆడే శీలా, జాదవ్ రమేష్, కరాడ్ బ్రహ్మానంద్, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు రోజులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు బంద్

**వాంకిడి డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 28 నుంచి 31 వ తేది వరకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు నిలిపివేయనున్నట్లు రీజనల్ మేనేజర్ ప్రభుదాస్, వాంకిడి బ్రాంచ్ మేనేజర్ జాడి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు(ఏపిజివిబి) శాఖలు 2025 వ సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్నందున టిజిబి బ్యాంకు పరిధిలోని లావాదేవిలు నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.శాఖలు, వ్యవస్థల సులభ విలీనం కొరకు శాఖా కార్యకలాపాలు, ఏటిఎం. యుపిఐ పేమెంట్స్.ఇంటర్నెట్ బ్యాంకింగ్, బ్యాలెన్స్ ఇంక్వైరి మొదలగు ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు, ఖాతాదారుల సేవా కేంద్రాలు(సిఎస్పి) 28 నుంచి 31 వ తేదీ వరకు అందుబాటులో ఉండవని తెలిపారు. ఖాతాదారులు సహకరించి ముందస్తు లావాదేవీలు చేసుకోవాలని కోరారు.బ్యాంకు సేవలు తిరిగి 01-01-2025 తేది నుంచి పునఃప్రారంభించడం జరుతుందని పేర్కొన్నారు.

## ఖోడద్ లో బాజీరావ్ బాబా

## విగ్రహ ప్రతిష్టా...వందలాది భక్తులు

**తలమడుగు డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

మండలం ఖోడద్ గ్రామంలో గురువారం ఆధ్యాత్మిక గురువు బాజీరావు బాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆధ్యాత్మిక గురువు బాజీరావు బాబా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కనుల పండుగ భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు అనంతరం బాజీరా బాబా చిత్రపటంతో ఎడ్ల బండిపై భాజ బద్దంత్రీలతో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో మనిషికి ప్రశాంతత లేదన్నారు దీంతో కొంతమంది అనారోగ్యం పాలవుతున్నారు అన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా. ఆధ్యాత్మిక గురువులు సూచించిన సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు అదేవిధంగా బాజీరావు బాబా చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని. పేర్కొన్నారు అనంతరం గ్రామంలో నూతనంగా ప్రదర్శించిన శబరిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం. కృషి చేస్తామని వారి పేర్కొన్నారు ఇందులో మాజీ సర్పంచ్ ఆనంద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి చిలుకూరి వెంకటరెడ్డి లక్ష్మారెడ్డి లింగ రెడ్డి జ్ఞానేశ్వరి పారాయణ సప్తహ సందర్భంగా మౌనిష్ రెడ్డి ని శాలువా కప్పి సన్మానించిన గ్రామస్తులు గంగారెడ్డి వెంకటేష్ , భోజరెడ్డి, లక్ష్మారెడ్డి నారాయణరెడ్డి కమలాకర్ తదితరులు ఉన్నారు.



**భారత కమ్యూనిస్టు పార్టీ**

## సిపిఐ శత వార్షికోత్సవాలు

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవాలను గురువారం రోజున ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం టౌన్ షిప్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యాలయం ముందు సిపిఐ జెండా ఆవిష్కరించిన ఏఐటియుసి గోలేటి బ్రాంచి ఉపాధ్యక్షులు భయ్యా మొగిలి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి, కొండు బానేష్, మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించింది. నాటి నుంచి నేటి వరకు నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని దున్నే వానికే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని వారిని పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని త్యాగాలు పోరాటాలు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ ఒక్కటే అన్నారు. ఇది అజరామరమని దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా పోరాడుతునే



ఉంటుందని దీనికోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ముఖ్యంగా ఈ దేశంలో అవినీతి పెరిగిపోయిందని దీనిని రూపుమాపాలంటే ఈ దేశంలో ఉన్న 30 శాతం యువత ముందుకు రావాలని కమ్యూనిస్టు పార్టీలో చేరాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి సాలీగామ సంతోష్,మలిశెట్టి సత్యనారాయణ మండల సహాయ కార్యదర్శి, మాదారం టౌన్ కార్యదర్శి పట్టీ శంకర్,సముద్రాల ఆనంద్,గజ్జల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతుల దగ్ధం

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మనుధర్మ ప్రజలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల అధ్యక్షుడు చిలుక రాజనర్సు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని దేశ నాయకుడుగా మలచిన 1927వ సంవత్సరంలో వందలాది మంది తన అనుచరులతో



కలిసి మనుధర్మ శాస్త్రం మనుస్మృతిని తగలబెట్టడం జరిగింది. ఆ పరంపర కొనసాగింపుగా ఈ రోజు మను స్మృతిని కాల్చడం జరిగింది. మన దేశంలో నిచ్చెన మెట్ల అసమాన వర్ణ – కుల వ్యవస్త యొక్క సైద్ధాంతిక గ్రంధం మనుధర్మ శాస్త్రం.దీని ప్రకారం చాతుర్వర్ణ వ్యవస్థలో బ్రహ్మ ముఖం నుండి బ్రాహ్మణుడు, బుజాల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదాల నుండి శూద్రులు పట్టారు అని అది దైవికం కాబట్టి పదాల నుండి పుట్టిన శూద్రుల పై వర్ణములకు సేవ చేస్తే వచ్చే జన్మలో పై కులంలో పుడతారు అని తీవ్రవమైన అణిచివేతకు గురి చేశారు.ఈ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో శూద్రులను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల మీద కఠినమైన ఆంక్షలు విధించారు. శూద్రులు, దళితులు, ఆది వాసులు, స్త్రీలు వేలాది సంవత్సరాలుగా విద్యకు, సంపదకు దూరం కావించ బడ్డారు. ఊర్లకు రనివ్వ లేదు. గుడిలోకి రానివ్వలేదు. బడిలోకి రానివ్వక పశువుల కంటే హీనంగా చూసేవారు, వేదాలు వింటే చెవిలో సీసం కరిగించి పోసేవారు, వేదాలు చదివితే నాలుక కోసేవారు. ఇలా ఇతర ఆధిపత్య కులాలకు సేవ చేయడమే శూద్రుల జీవిత ధర్మంగా, జీవిత లక్ష్యంగా చేశారు. స్త్రీలను సతి సహగమనం పేరుతో భర్త చనిపోతే భర్త చితిపై భార్యను పెట్టి కాల్చేవారు. స్త్రీల అన్ని హక్కులను హరించారు. అలాటి అమానవీయ, అమానుష గ్రంధం ఏ మతానికి కూడా లేదు. అందుకని దానిపైన తీవ్ర ఆగ్రహంతో ఆ మనుస్మృతిని 1927 డిసెంబరు 25న వేలాది ప్రజల సమక్షంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తగల పెట్టారు. తనకు బ్రాహ్మణులు వ్యక్తులే కాని శత్రువులు కాదని బ్రాహ్మణిజం మాత్రమే శత్రువని తన ఆచరణ ద్వారా ఆయన చెప్పడాన్ని గుర్తుచేశారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోమాస రాజం ప్రధాన కార్యదర్శి, బత్తుల రాజాలింగు ఉపాధ్యక్షుడు, మాస మురళీ చీఫ్ అడ్వైసర్, అంబాల రాజారాం కార్యదర్శి, ఎనగందుల శివాజీ, అరికిళ్ల దుర్గయ్య, కాసర్ల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం అడవుల్లో పర్యటించిన కంప పిసిసిఎఫ్

**జన్నారం, డిసెంబరు 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అడవుల్లో హైదరాబాద్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కంప సువర్ణ గురువారం డివిజన్ అధికారులతో కలిసి పర్యటించారు. బుధవారం రాత్రి ఇంధన్ పల్లి రేంజ్ లో గల కామన్ పల్లి వాచ్ టవర్, గనిశెట్టి కుంట, మైసమ్మకుంట, జన్నారం రేంజ్ లోని గొండుగూడా, బైసన్ కుంట బేస్ క్యాంపు, తాళ్లపెట్ రేంజ్ లోని మల్యాల వాచ్ టవర్లను




సందర్శించి అడవుల పరిస్థితిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సువర్ణతో పాటు ఎఫ్డిపిటి శాంతారామ్, మంచిర్యాల డిఎఫ్ఓ శివ ఆసిస్ సింగ్ లు సఫారీలో పర్యటించారు. ఎప్పటికప్పుడు అడవి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలప ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను సువర్ణ ఆదేశించారు. ఆమె వెంట జన్నారం, ఇంజన్ పల్లి రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, కారం శ్రీనివాస్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, ఇంధన్ పల్లి సెక్షన్ ఆఫీసర్ రవి, గోండుగూడ బీట్ ఆఫీసర్ లాలూబాయి తదితరులు ఉన్నారు.

## జాతీయ మహాసభల విజయవంతం కొరకు విరాళాల సేకరణ

**రామకృష్ణాపుర్,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ మహాసభలు విజయవంతంగా నిర్వహించడానికి రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ ) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో విరాళాలు సేకరించడం ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత కుల నిర్మూలన కొరకు, ఎస్సీ సప్లై దేశవ్యాప్తంగా అమలు చేయాలని దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధుల దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ, దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహించుటకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి జనవరి 5, 6, 7 తేదీలలో హైదరాబాదులో జరుగు జాతీయ రెండవ మహాసభలకు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు ఈ మహాసభల విజయవంతం కొరకు ఆర్థిక సహాయ సహకారాలు అందించగలరని విజ్ఞప్తి చేస్తూ అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం ( ఎ ఇ డి ఆర్ ఎం ) హైదరాబాదులో జనవరి 5 6 7 తేదీలలో జరుగు జాతీయ 2వ




మహాసభల విజయవంతం కొరకు విరాళాలు సేకరిస్తున్న (డి హెచ్ పి ఎస్) నాయకులకు వ్యాపార వర్గాలు కార్మికులు ప్రజ లందరూ వారికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి రవి, పి ఎన్ ఎం రాష్ట్ర సమితి సభ్యులు మామిడి గోపి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితిసభ్యులు మొగిలి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎంఎల్ఏ పరామర్శ

**బెజ్జూర్,డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని సుష్మీర్ గ్రామానికి చెందిన ఆలం భీంరావు ఇటీవలే మృతి చెందారు.అలాగే మొగవెల్లి గ్రామానికి చెందిన ఆత్రం రాజారాం తల్లి గురువారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న



మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు.వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.అనంతరం మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో గిరిజన నాయకులతో ఈ సందర్భంగా గిరిజన నాయకులు వారికి అనేక సమస్యలను వారి సమస్యలపై మాజీ ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బషరత్ ఖాన్,డోకె వెంకన్న,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,ఆదివాసీ నాయకులు సిడెం సకారం, కోరితే తిరుపతి,ఏనుక శంకరయ్య,తొర్రెం బానయ్య,ఎలాది శేఖర్,పోల్క వెంకటేష్,అమృత,శ్రీదేవి పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**బోథ్ ,డిసెంబరు 26, సూర్య మేజర్ న్యూస్ :**

బోథ్ మండలంలోని నకలవాడ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠపన కార్యక్రమానికి హాజరై హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని ఆధ్యాత్మికతోనే మానాసికొల్లాసం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగరెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ నియోజవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బోథ్ మాజీ ఎంపీటీసీలు మహేందర్, షేక్ రజియా బేగం, మండల నాయకులు శంకర్ , లింగారెడ్డి, అబుద్, రాజురెడ్డి,సయ్యన, జాదవ్ ఉమేష్ , సంజీవ్, కేశవ్,జికె గంగాధర్, గంగారాం, దేవేందర్,రాజు కుమార్, ఉన్నారు.

## అదిలాబాదులో బిజెపి నూతన కార్యాలయం

**తలమడుగు డిసెంబర్ 26 సూర్యా మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరుకావడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆదిలాబాద్ %మీూూ% శ్రీ పాయల్ శంకర్ విచ్చేసి నూతన బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభించారు అలాగే ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో తలమడుగు మండల బీజేపీ అధ్యక్షుడు బోనగిరి స్వామి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నక్క ధనుంజయ్, చంద్రకాంత్,బీజేపీ ప్రధాన కార్యదర్శి ముత్యాల దేవన్న, బీజేపీ యోమోర్చా మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్, గిరిజన మోర్చ అధ్యక్షుడు గోడం భుజాంగ్రవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్, బోన్ల వెంకటస్వామి, అశోక్, కాశీరం, పురుషోత్తం, కైలాష్, రవి, కిస్టు, కిరణ్ తదితరులు బీజేపీ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## క్రీడలతో శారీరిక దారుఢ్యం, మానసిక ఉల్లాసం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే పనిలో ఏకాగ్రత పెంపొందుతుందని కలెక్టర్ దీపక్ కుమార్ అన్నారు. గురువారం రోజున బెల్లంపల్లి పట్టణంలో గల తిలక్ మైదానంలో



తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్, మాజీ డి.ఎస్.పి పులియాల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యకరమైన శరీరం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఈనెల 25, 26 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో వివిధ రాష్ట్రాల జట్లు పాల్గొన్నారని తెలిపారు. బాలుర సబ్ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో కేరళ, ద్వితీయ స్థానంలో మహారాష్ట్ర, తృతీయ స్థానంలో తెలంగాణ, బాలికల సబ్ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో కేరళ, ద్వితీయ స్థానంలో తెలంగాణ, తృతీయ స్థానంలో మధ్యప్రదేశ్, పురుషులు, మహిళలు యూత్ విభాగంలో ప్రథమ స్థానంలో కేరళ, ద్వితీయ స్థానంలో తెలంగాణ, తృతీయ స్థానంలో మధ్యప్రదేశ్ జట్లు నిలిచాయని తెలిపారు. క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పోటీలలో అత్యుత్తమ ప్రతిభతో రాణించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో ఈనెల 28న గాయనీ గాయకుల ఎంపిక

**జన్నారం, డిసెంబరు 26, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రముఖ ప్రజాకవి గాయకులు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేళ్ల నా ఊరు గేయ కావ్యం, ఓయమ్మ నా పల్లె సీమ పాట కోసం జన్నారం మండల కేంద్రంలో ఈనెల 28న గాయని గాయకుల ఎంపిక కార్యక్రమం స్థానిక పిఆర్టియు భవన్లో నిర్వహించడం జరుగుతుందని కళాకారుడు రాజలింగం తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో రాజలింగం మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గాయని గాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని అదేవిధంగా 243 చరణాలు కలిగిన ఈ గేయ కావ్యంలో 243 మంది ప్రతిభావంతులైన పాటలు పాటించడం జరుగుతుందని తెలిపారు.



ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం

## కక్ష పూరిత రాజకీయమే

- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**



తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ చేయడం కేవలం కక్ష పూరిత రాజకీయమేనని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే ఈ తీవ్రంగా ఖండిస్తూ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిత్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటున్నందుకు అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని తెలుపుతూ,తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూ కూడా ఈ విధంగా కేసులు పెట్టలేదని గుర్తు చేశారు.కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలనీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

మృతుని కుటుంబానికి

## బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ

**జన్నారం, డిసెంబరు 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు పూర్ణపు రాజారావు ఇటీవల మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న ఎస్సీటీ చైర్మన్ సాయిని ప్రసాద్ నేత వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి గురువారం 25 కేజీల రైస్ బ్యాగ్ తో



పాటు నిత్యాసర సరుకులను అందజేశారు. అదేవిధంగా పొనకల్ పట్టణానికి చెందిన కొండ గంగన్న గౌడ్ ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన ఆ కుటుంబానికి చేతనందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తన ధ్యేయమన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తాను పాలుపంచుకోవడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఆయన వెంట ఎస్సీటీ సంస్థ నాయకులు ఒల్లాల నర్సగౌడ్, మంతెన వెంకటేష్, పొనకల్ తాజా మాజీ ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, గట్టు ముజ్జన్న తదితరులున్నారు.

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

### కేయూ డిగ్రీ రీఅడ్మిషన్ కోసం సంప్రదించగలరు

- 2,4,6వ సెమిస్టర్లలో పునః ప్రవేశానికి అవకాశం

- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్య అభ్యసించి, మధ్యలో విద్యా సంవత్సరం పూర్తి చేయకుండా ఉన్నటువంటి విద్యార్థులు 2, 4, 6వ సెమిస్టర్లలో రీ అడ్మిషన్ పొందడానికి సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు. ఈ మేరకు కళాశాలలోని పరీక్షల విభాగం వారిని సంప్రదించి జనవరి 3వ తేదీ లోపల కళాశాలలో ప్రాసెసింగ్ చేసుకొని కాకతీయ విశ్వవిద్యాలయ రీ అడ్మిషన్ అనుమతి పొంది విద్యను కొనసాగించగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని పరీక్షల విభాగం కోఆర్డినేటర్ రేష్మ ను సంప్రదించగలరని పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ విద్యను మధ్యలోనే ఆపేసిన విద్యార్థులకు ఇదొక మంచి అవకాశమని చెప్పారు. సంబంధిత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




ఘనంగా సీపీఐ పార్టీ 100 సంవత్సరాల సంబరాలు

**బోథ్, డిసెంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలకేంద్రంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) కార్యకర్తలు గురువారం పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా బోథ్ పట్టణ అధ్యక్షుడు ఎల్ .నరేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.సిపిఐ



జిల్లా నాయకులు గోవర్ధన్ మాట్లాడుతు, భారతదేశ రాజకీయ రంగంలో పార్టీ సిద్ధాంతాల పట్ల నిరంతర నిబద్ధతగా పని చేస్తుందని అన్నారు.శ్రామిక వర్గం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పాటు పడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో సిపిఐ ది కీలక పాత్ర అని అన్నారు. ఈ వేడుక పార్టీ దాని ప్రధాన విలువలకు అంకితభావం, సామాజిక న్యాయం,సమానత్వాన్ని ప్రోత్సహించడానికి నిరంతర పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోవర్ధన్,దాస్, భోజన్న,.,గోదావరి,నరేష్, మున్సిఫ్,కార్తీక మరియు నితీష్ పాల్గొన్నారు.

నిందితుడుకి కఠినంగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలి

**గుడిహత్నూర్: డిసెంబర్,26 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుడు చెట్ల పోశెట్టి కి కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి అన్నారు. గురువారం బాధితురాలు ఇంటికి వెళ్లి బాలికను,బాలిక కుటుంబాన్ని




పరామర్శించారు. బాలిక తల్లిదండ్రులతో మాట్లాడి నిందితుడికి కఠిన శిక్ష పడే విధంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ నుంచి న్యాయం జరిగేలా చూస్తామని భరోసానిచ్చారు. బాధితురాలికి అన్ని విధాలుగా అండగా ఉండి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల దాడులు అత్యాచారాలు చేసేవారిపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. అనంతరం ఉట్నూర్ డి.ఎస్పి నాగేందర్ తో ఫోన్లో ఈ ఘటనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కేసు విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని ఆమె అన్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని ఆమెతో డిఎస్పి అన్నారు.

## రాష్ట్ర మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

**నిర్మల్ డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో నల్గొండ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభ పోస్టర్లను గురువారం నిర్మల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శంకర్ అశోక్ మాట్లాడుతూ ఈ మహాసభలకు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

### కేజీబీవీలో పర్యవేక్షణకు మహిళా ఉపాధ్యాయులు

**నిర్మల్ డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

సమగ్ర శిక్ష పరిధిలోని కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు గత 17 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లకు సాధనకు నిరవధిక సమ్మెకు చేశారు.ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోవడంతో శుక్రవారం నుండి పూర్తిస్థాయిలో బోధనేతర సిబ్బందితో సమ్మెలో పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థుల పర్యవేక్షణ చేపట్టేందుకు విద్యాశాఖ అధికారులు 18 మహిళా ఉపాధ్యాయులను నియమించారు.

### సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో 9వ సబ్ జూనియర్ అండ్ యూత్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ 2024-25 బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కాంగ్రెస్ నాయకులు టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి, తెలంగాణ సాఫ్ట్ బేస్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులియాల రవికుమార్. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బేస్ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువేందర్,ట్రెజరర్ దినాకర్,జిల్లా ర్తో బాల్ సెక్రటరీ యాదండ్ల బలరాం, నాయకులు మునిమండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### దారి దోపిడికి యత్నించిన గుర్తు తెలియని వ్యక్తులు.

**గుడిహత్నూర్,డిసెంబర్,26 మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని వైన్స్ లో పనిచేసే యువకుడిని వెంబడించి దారి దోపిడికి గుర్తు తెలియని వ్యక్తులు యత్నించారని గుడిహత్నూర్ ఎస్సై మహేందర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని వైన్స్ లో పనిచేసే బండి సురేష్ బుధవారం రాత్రి వైన్స్ ను బంద్ చేసి వైన్స్ డబ్బులతో ఇంటికి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు అతనిని వెంబడించి జాతీయ రహదారిపై మండల కేంద్రానికి సమీపంలో గల వంతెన వద్ద సురేష్ ద్విచక్ర వాహనాన్ని ఆపి అతనిపై దాడి చేసి అతని వద్ద ఉన్న డబ్బును దోచుకునే ప్రయత్నం చేశారని దారి దోపిడికి యత్నించిన గుర్తు తెలియని వ్యక్తులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## జీబీవీల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

**నిర్మల్ డిసెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

కేజీబీవీ, సమగ్రశిక్షా ఉద్యోగులు నిరసన చేపడుతున్న సందర్భంగా ఆయా మండలాల్లో కస్తూర్బా విద్యాలయాల్లో ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేయాలని డీఈవో రామారావు ఎంఈవోలను గురువారం ప్రకటనలో ఆదేశించారు. వారు కేజీబీవీ పాఠశాలల్లో వంట మనుషులు, వాచ్మెన్ లు, టీచింగ్ స్టాఫ్ను సర్దుబాటు చేయాలని ఎంఈఓలకు సూచించారు.

సోన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి

**సోన్, డిసెంబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

సోన్ పోలీస్ స్టేషన్ ను నిర్మల్ డి.ఎస్.పి గంగారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు. అలాగే పరిసరాలను పరిశీలించి, రిసెప్షన్ కు సంబంధించిన పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదుదారునితో సిబ్బంది మంచిగా మాట్లాడాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిఐ నవీన్ కుమార్, ఎస్సై కే. గోపి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

